# ఎవరు గొప్ప?

## ఆర్. వసంత్ కుమార్

దేవ లోకం బిజీగా ఉంది

కారణం హటాత్తుగా ''ధనలక్ష్మి''కి చదువుల తల్లి ''శారద''లకు భూలోక యాత్ర చేయాలని కోరిక కలగడమే.

సరిగ్గా అదే సమయానికి ''నారాయణ నారాయణ'' అంటూ కలహ భోజుడైన నారదుడు అక్కడికి వచ్చి అక్కడ పరిస్థితిని చూసి, దేవతలారా ఏమిటి ఈ హడావిడి'' అని అడిగాడు.

మునీంద్రా నీవే చెప్పు భూ లోకంలో చదువును మించిన గౌరవం ఇంకోటి ఉందా? ఓర కంటగా ధనలక్ష్మి వంక చూస్తూ నారదుడ్ని సలహా అడిగింది. శారద! వెంటనే ధనలక్ష్మి కొంగును బొడ్లో దోపి ''చెప్పు త్రిలోక సంచారి భూ లోకంలో డబ్బుని మించిన గౌరవం ఇంకోటి ఉందా?'' దూకుడుగా ముందుకొచ్చింది.

నారదుడి పని అడకత్తెరలో పోక చెక్కలా అయింది. క్షణంలో అతనికో ఆలోచన వచ్చింది. దేవతలారా! మానవులు చెప్పుకొనే ఒక సామెత చెప్పనా? అని వారి అంగీకారం కోసం ఎదురు చూడకుండానే చెప్పాడు నారదుడు.'' కరవమంటే కప్పకు విడవ మంటే పాముకు రెండింటికీ కోపమె నట. ''ముందు చూస్తే నుయ్యి— వెనుక చూస్తే గొయ్యిలా ఉంది నా పరిస్థితి. కాబట్టి దీనికి సమాధానం నే చెప్పే కంటే భూ లోకం వెళ్ళి మీరే తెల్సుకోండి. కాని ఒక్క విషయం గుర్తుంచుకోండి. అయోధ్య, పంజాబ్, కాశ్మీర్‌లు మాత్రం వెళ్ళకండి. అయోధ్య వెళితే కరసేవకులు అనుకుని జైలులో పెడతారు. పంజాబ్ వెళితే తీవ్రవాదులు మిమ్మల్ని కిడ్నాప్ చేస్తారు. ఇక కాశ్మీర్ వెళ్ళారంటే పాకిస్తాన్ సైనికులు కాల్చి చంపేస్తారు. కాబట్టి మీకు అనుకూలంగా ఉండాలంటే ఆంధ్ర ప్రదేశ్ వెళ్ళండి, అక్కడ ఓ వ్యక్తిని ఎన్నుకొని అతన్ని మీరు పరీక్షించి ఆ తర్వాత ఎవరు గొప్పో తెల్సుకోండి. ప్రస్తుతానికి నన్ను వొదిలేయండి అంటూ '' నారాయణ నారాయణ'' అని వెళ్ళి పోయాడు. ''ధనలక్ష్మి'', ''శారదలు'' భూలోక యాత్రకు బయలుదేరి వెళ్ళారు.



విజయ్ —

పేరుకు తగ్గట్లే ఎక్కడా అపజయం అనేది లేకుండా ఎం.ఎ వరకు వచ్చాడు. అతనికి గోల్డు మెడల్ కూడా ఉంది.

అతనికి అన్ని సినిమా కష్టాలే — అంటే పెళ్ళికెదిగిన చెల్లెళ్ళిద్దరు పోలియో వచ్చి కాళ్ళు లేని తమ్ముడు, ముసలి తల్లి వీళ్ళందరిని విజయ్‌కి వదిలేసి వాళ్ళ నాన్న హాయిగా దేవుడి దగ్గరకు వెళ్ళిపోయాడు.

ఉదయం 7—30 అయింది. అతనికి అది 50వ ఇంటర్వ్యూ బయలు దేరుతూ 'హాఫ్ సెంచరి' అనుకుంటూ నవ్వుకున్నాడు. కాని అతను జీవితంలో ఎప్పుడూ చేయని ఓ వెధవ పని చేస్తాడని అతనికి తెలియదు.

ఇంటర్వ్యూకు చేరుకునే సరికి 9—50 అయింది. ఇంటర్వ్యూ 10 గంటలకు. అక్కడున్న ప్యూన్ వారి పరిస్థితికి జాలి పడ్డాడు. ఎందుకంటే ఆ ఉద్యోగం రికమండెడ్ క్యాండేట్‌కి కన్ఫర్మ్ అయిందని తనకు తెలుసు కనుక.

ఈ ఉద్యోగం కూడా రానట్లే నీరసంగా ఇంటర్వ్యూ నుండి బయటకు వస్తూ అనుకున్నాడు. అయినా క్లర్క్ పోస్టుకి ''ఎన్.టి.ఆర్'' దిగిపోవడానికి కారణము ఏమిటి?'', ''వి.పి.సింగ్‌ను ప్రధాని పదవి నుండి ఎందుకు దించారు?'', ''చంద్రశేఖర్ ప్రభుత్వం ఎంత కాలం ఉంటుంది?'', ''రిజర్వేషన్లు ఉండాలా? వద్దా?'', ''రామ జన్మ భూమి బాబ్రి మసీదు విషయంలో నీ ఉద్దేశ్యం ఏమిటి?'', ''మధ్యంతర ఎన్నికలొస్తే రాజీవ్ గాంధి గవర్నమెంట్ వస్తుందా?'' ఇలాంటి ప్రశ్నలకు ఏమిటి సంబంధం? ఉద్యోగానికి సంబంధించిన ప్రశ్న ఒక్కటి అడగకుండా ఎప్పుడు ఏ ప్రభుత్వాన్ని పడగొడుతుందో తెలియని కుళ్ళు రాజకీ

యాల గురించి అడిగితే తనలాంటి సామాన్యుడు ఏం చెప్పగలడు. తనలో తాను నవ్వుకోవడం అది రెండవసారి ఆ రోజులో! అలా ఆలోచిస్తూ నడుస్తున్న వాడల్లా ఒక్కసారిగా ఆగిపోయాడు. ఎదురుగా హోటల్.

వెంటనే ఆకలి గుర్తొచ్చింది. అతనికి తెలుసు జేబులో ఉంది ఒక్క రూపాయేనని కాని ఆకలిని ఎంతసేపని భరించగలడు పాపం పూర్తిగా ఫుల్ భోజనం తినేసి రెండు గ్లాసుల నీళ్ళు త్రాగి ''త్రేపి'' టి ఆర్డరిచ్చాడు.

టితోపాటు ఇచ్చిన బిల్లు వంక చూసాడు. పదిహేను రూపాయల ఇరవై అయిదు పైసలు. అతను ముందే అనుకున్నాడు. అంట్లు తోమడమో! పిండి రుబ్బడమో! చెయ్యాల్సి వస్తుందని కాని అంతకు మించి ఆకలి తీరడానికి మార్గం కన్పించలేదు. అనుకుంటూ తలెత్తి చూసాడు విజయ్.

ఎదురుగా ఓ వ్యక్తి టీ త్రాగుతూ కన్పించాడు. అతను ఎదో ఆలోచిస్తున్నాడు. అతని కెదురుగా బిల్లు ''డెబ్బై అయిదు పైసలు'' వేగంగా ఆలోచించాడు. విజయ్ క్షణంలో అతని చేతిలో మార్పు జరిగింది. ''డెబ్బై అయిదు పైసలు'' బిల్లు విజయ్ కు, పదిహేను రూపాయల ఇరవై అయిదు పైసల బిల్లు ఎదుటి వ్యక్తి ముందుకి మారాయి.

క్షణం కూడా ఆలస్యం వేయకుండా డెబ్బై అయిదు పైసల బిల్లు కట్టి బయట పడ్డాడు విజయ్. ఇదంతా గమనిస్తూ ఏం వేయకుండా ప్రక్క లైనులో నుంచి చూస్తూ మౌనంగా వుండి పోయాడు మరో నిరుద్యోగి.

ఇదంతా గమనిస్తున్న ధనలక్ష్మి, చదువుల తల్లి శారదలకు మతిపోయినంత పనయింది. మొదట తేరుకున్న ధనలక్ష్మి శారదతో— ''శారదా నారదుడు ఆంధ్రప్రదేశ్ మనకను కూలంగా ఉంటుందన్నాడు కానీ ఇక్కడ నిరుద్యోగం, ఆకలి బాధలు ఎక్కువగా ఉన్నాయి సుమా! అంది నవ్వుతూ.

మనలో ఎవరు గొప్పో? తేల్చుకోడానికి ఇక్కడికి వచ్చాము. కానీ మన ఇద్దరిలో ఎవరు గొప్పకాదు. ఒక విద్యావంతుడి ఆకలిని తీర్చలేక— అతనిని మోసాలు చేసే స్థాయికి దిగజార్చిన ఈ రాజ్యాంగం, ఈ కుళ్ళు రాజకీయం నడిపే నాయకులే నిజంగా మనకంటే గొప్ప. ''లక్ష్మి మనం ఇక్కడ వుండడం అంత శ్రేయస్కరం కాదు వెడదాం పద'' అంటూ నింగి కెగిరిపోయారు ఆ దేవతలు.

# కవితాలహరి

## ''నిరీక్షణ''

ఓ ప్రియా!
మేరీ హసీనా!
ఎన్ ప్రియే!
నన్న ప్రియా!
ఎన్ని భాషల్లో తల్చుకున్నా
తగ్గటంలేదు, నా మనసులోని
రోధన
నీ మీద, నాకున్న ''ఆరాధన''
నీతో కలిసి తిరిగిన రోజుల
జ్ఞాపకాల్లో నా ఒళ్ళంతా
పులకరింతలతో జల్లుమంటుంది.
నా దేహంలో నీవు లేని చోటు
లేదు
చిలకలాంటి ముక్కు
పండులాంటి దుండు పెదాలు
నెమలి లాంటి ఒళ్ళు
మత్తెక్కించే కళ్ళు
గుర్తుకొచ్చి నన్ను పిచ్చివాణ్ణి
చేస్తున్నాయి.
అందుకే దూర తీరంలో వున్న
నీ కోసం, నీరాక కోసం,
నేను కాదు, నా మనసు, నా
హృదయం, నా ప్రేమ,
అంతా నీకోసం ''నిరీక్షణ''
చేస్తున్నాయి!

— హెచ్. సుభాన్

## నవ్వే పూవులో...

నవ్వే పూవులో స్వచ్ఛదనం
విరితోటంతా చల్లదనం...
తెలుసుకో ప్రియతమా
ఏ కొండను పూచాయో
ఏ గుండెను తాకయో
ఏ గుడికే చేరాయో
ఏ ఒడిలో తీయగా ఒదిగాయో
ముక్కలుకు ఎగిసిన గాసీ...
చక్కని
గుభాళింపిస్తాం...
ఎన్ని రంగులున్నాయో
అన్ని హంగులున్నాయి
విడిగా సుమాలం

కలిపితే హారాలం
చావుకైనా పుట్టుకకైనా
అన్నిట మేమన్మ వేదాంతం
విరితోటకే అలంకారం...
ప్రకృతి
దెంత 'రసస్పృష్టి
విరుగాలికే తలవూపడం...
ఎదపై
పూల కుంభవృష్టి
పూవులాంటి మనసుంటే

జగమంతా బృందావనం!

— రవి వర్మ.

## స్వార్థం

మనుష్యుల్లారా...
నీ మానవత్వ మెక్కడ...?
నీ సంస్కార మెక్కడ...?
పలుకుల్లో తియ్యదనం...!
హృదయంలో కాఠిన్యం...!
వేషంలో నవనాగరికం...!
ప్రవర్తనలో రాక్షసత్వం...!
మనిషిలో అనురాగం...!
మనసులో స్వార్థత్వం...!
గొప్పలకోసం సంపాదిస్తున్నారు
అధికారం...!
ప్రజాసేవ పేరుతో చేస్తున్నారు
మోసం...!
పేదరికపు పేరుతో సంసారుల
సైతం పతితలుగా మార్చి
స్వార్థ—
మనే అగ్నికి! ఆహుతులుగా
మారుస్తుంది సమాజం...!

వి. నిర్మలా ప్రియదర్శిని.